**ఎస్ఇపి-2020 విజయవంతంగా పూర్తయిన 3 సంవత్సరాలకు గుర్తుగా ఆన్‌లైన్ మోడ్‌లో భారతీయ భాషలు మరియు సాహిత్యంలో ప్రశ్నాంశ రచన పై జాతీయ మారథాన్(దీర్ఘకాల పోటీ)**

**తెలుగు భాష కోసం ప్రశ్నాంశ రచన పై ఆన్‌లైన్ మారథాన్(దీర్ఘకాల పోటీ)**

- **ఏమిటి :** భారతదేశం నుండి తెలుగు భాష/సాహిత్యం/భాషా శాస్త్ర బోధనలో నిమగ్నమై ఉన్న సహాయకాచార్యులు/లెక్చరర్లు మరియు పరిశోధనా విద్యార్థుల కోసం ఆన్‌లైన్ మోడ్‌లో భారతీయ భాషలలో మరియు సాహిత్యంలో ప్రశ్నాంశ రచన పై 15-రోజుల మారథాన్(దీర్ఘకాల పోటీ).
- **ఎప్పుడు :** 28-08-2023 నుండి 11-09-2023 వరకు (తేదీ పొడిగించబడింది)
- **మోడ్ :** ఆన్‌లైన్ – గూగుల్ మీట్ మరియు ఎన్ టి ఎస్-ఐ క్వశ్చన్ ఇన్‌పుటింగ్ కన్సోల్(ప్రశ్న ఉత్పాదన చేయు బల్ల).
- **వేదిక :** జాతీయ పరీక్ష సేవా కేంద్రం-భారత్, భారతీయ భాషా సంస్థ

---

- **అర్హత**
  - భారతదేశంలో ఉన్న విశ్వవిద్యాలయాలలో తెలుగు (భాష/సాహిత్యం/భాషాశాస్త్రం - ప్రాధాన్యంగా ప్రభుత్వ లేదా ప్రభుత్వ సహాయం పొందుతున్న/స్వయంప్రతిపత్తి గల సంస్థలు) బోధనలో నిమగ్నమై ఉన్న ఉపాధ్యాయులు/సహాయకాచార్యులు/లెక్చరర్లు మరియు పరిశోధనా విద్యార్థులు అర్హులు.
  - ప్రాథమిక ఆంగ్ల సమాచార నైపుణ్యాలు అవసరం.
  - భాషాశాస్త్రం/భాషా విజ్ఞానంలో ఉన్నత డిగ్రీని కలిగి ఉన్న మరియు ఇప్పటికే తెలుగు భాషలో పరీక్ష మరియు మూల్యాంకనంలో ఎన్.టి.ఎస్-ఐ యొక్క 5-రోజుల ప్రాథమిక శిక్షణాశిబిరంలో పాల్గొన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడుతుంది.
  - **కార్యక్రమానికి కావలసిన సరంజామ**
  - డెస్క్‌టాప్/ల్యాప్‌టాప్ కనీస లక్షణాలతో మంచి పని స్థితిలో ఉన్నవి (4 జిబి ర్యామ్ ఓఎస్ విండోస్ ఎక్స్ పి, 7 & అంతకంటే ఎక్కువ ఉన్న కోర్ 2 డియో ప్రాసెసర్ మొదలైనవి).
  - స్థిరమైన ఇంటర్నెట్ కనెక్షన్

- గూగుల్ క్రోమ్, మొజిల్లా ఫైర్‌ఫాక్స్, ఇంటర్నెట్ ఎక్స్‌ప్లోరర్ మొదలైన బ్రౌజర్‌లతో యూనికోడ్ ప్రారంభించబడిన డెస్క్‌టాప్/ల్యాప్‌టాప్. అటువంటి బ్రౌజర్‌ల తాజా వెర్షన్‌ను ఉపయోగించడం ఎక్కువగా సిఫార్సు చేయడమైంది.

- **ఉద్దేశ్యాలు**
  - ఎన్ ఇ పి-2020ని విజయవంతంగా అమలు చేసిన మూడవ సంవత్సరానికి గుర్తుగా.
  - సంబంధిత వాటాదారుల మధ్య పరీక్ష మరియు మూల్యాంకనం యొక్క శాస్త్రీయ పద్ధతి గురించి దేశవ్యాప్తంగా ఏకాభిప్రాయం మరియు అవగాహన కల్పించడం.
  - భాష, సాహిత్యం మరియు భాషాశాస్త్రంలో ఉపాధ్యాయుల/పరిశోధనా విద్యార్థుల/నిపుణుల వృత్తిపరమైన నైపుణ్యాలను మెరుగుపరచడం.

- **పరిహారం**
  - విజయవంతంగా పాల్గొనే వారందరూ రూ. 4,500.00 (నాలుగు వేల ఐదు వందలు మాత్రమే) టోకెన్ గౌరవ వేతనంగా పొందేందుకు అర్హులు. గౌరవ వేతనానికి అర్హత పొందేందుకు, పాల్గొనేవారు ప్రతిరోజు మరియు మారథాన్(దీర్ఘకాల పోటీ) ముగిసే వరకు చెల్లుబాటు అయ్యే ప్రశ్నాంశాల నిర్ణీత కనీస సంఖ్యను ఇన్‌పుట్ చేయాలి.
  - **విజయవంతంగా పాల్గొనే వారందరూ ధృవీకరణ పత్రాన్ని అందుకుంటారు.**
  - **విజేతను (ప్రతి భాషకు ఒకరు)** పారామితులు మరియు బెంచ్‌మార్క్‌లను నెరవేర్చే విధంగా ఏర్పాటు చేసిన అధ్యక్షులతో, పాల్గొనేవారు నమోదు చేసిన చెల్లుబాటు అయ్యే ప్రశ్న ప్రత్యేక అంశాల ఆధారంగా నిర్ణయిస్తారు. సాధారణ పరిహారంతో పాటు, విజేతకు కింది వాటిని కూడా ప్రదానం చేస్తారు–
  - అవార్డు ధృవీకరణ పత్రం
  - ఒక ట్రోఫీ
  - ఎన్ టి ఎస్-ఐ తో 2 నెలల వరకు పూర్తి చెల్లింపుతో(వసతి, స్థిర గౌరవ వేతనంతోటి ప్రయాణ భత్యం, దాదాపు రూ. 20-25వేల రూపాయలు/నెలకు) పొడిగించలేని పని అవకాశం.

- **నిబంధనలు మరియు షరతులు**
    - గౌరవ వేతనం అందుకొనే అర్హత పొందేందుకు, షార్ట్‌లిస్ట్ చేయబడిన వారు సక్రమంగా పూరించిన మరియు సంతకం చేసిన గౌరవ వేతన రశీదులు, పాన్ కార్డ్ మరియు అధార్ కార్డ్‌ల హార్డ్‌కాపీలను వీలైనంత త్వరగా స్పీడ్/రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా పంపడం తప్పనిసరి. 25.08.2023న ఎంపిక జాబితాతో పాటు పోస్టల్ చిరునామా, గౌరవ వేతన రశీదు & బ్యాంక్ ఫార్మాట్ యొక్క సాఫ్ట్‌కాపీలు అప్‌లోడ్ చేయబడును. గౌరవ వేతనం ఆదాయపు పన్ను రిటర్న్(ఐటిఆర్) మినహాయింపుకు లోబడి ఉంటుంది.
    - పాల్గొనేవారు, పరీక్ష మరియు మూల్యాంకనంలో ప్రాథమిక శిక్షణా కార్యక్రమానికి హాజరైనందుకు రుజువుగా ఎన్ టి ఎస్-ఐ జారీ చేసిన పాల్గొన్న ధృవీకరణ పత్రం యొక్క స్కాన్ చేసిన కాపీని వర్తించే చోట సమర్పించాలి.
    - కనీసం 20 చెల్లుబాటు అయ్యే ప్రశ్నాంశాలు ప్రతిరోజూ తప్పకుండా ఇన్‌పుట్ చేయాలి. పాల్గొనేవారు ఒక రోజులో 20 కంటే తక్కువ ప్రశ్నాంశాలను ఇన్‌పుట్ చేస్తే, ఆమె/అతను మారథాన్‌కు(దీర్ఘకాల పోటీకి) అనర్హుడవుతారు. (రోజు 12:00AM నుండి 11:59PM వరకు లెక్కించబడుతుంది). మరియు, అలాంటి వారు ఎటువంటి గౌరవ వేతనం లేదా రివార్డ్‌కు అర్హులు కారు.
    - ప్రశ్నలను ఏదైనా క్వశ్చన్ బ్యాంక్, గైడ్ బుక్ మొదలైన వాటి నుండి కాపీ చేసి ఇన్‌పుట్ చేయకూడదు.
    - పాల్గొన్నవారికి ఏ సమయంలోనైనా ప్రశ్నాంశాన్ని ఇన్‌పుట్ చేస్తున్నప్పుడు, సాంకేతిక/విద్యాపరమైన సహాయం, కార్యాలయ సమయాల్లో అంటే 09:30AM నుండి 5:30PM వరకు మరియు పని దినాల్లో (సోమవారం నుండి శుక్రవారం వరకు) మాత్రమే అందుబాటులో ఉంటుంది.
    - మారథాన్(దీర్ఘకాల పోటీ) ప్రారంభమయిన మొదటి/రెండవ రోజున వివరణాత్మక మార్గదర్శకాలతో అవసరమైన శిక్షణ అందించబడుతుంది.
    - భారతీయ భాషా సంస్థ మరియు దాని కేంద్రాలకు చెందిన ఫ్యాకల్టీ సభ్యులు/అధికారులు కూడా దీని కోసం దరఖాస్తు చేసుకోవచ్చు; అయినప్పటికీ, వారు ఆ పని కోసం ఎటువంటి గౌరవ వేతనం పొందేందుకు అర్హులు కాదు. ఇతర నిబంధనలు మరియు షరతులు అలాగే ఉంటాయి.

- భారతీయ భాషా సంస్థ యొక్క వివిధ యూనిట్లు/స్కీములు/సెంటర్లు/ప్రాజెక్టులలో (ఎన్ టి ఎస్-ఐ మినహా) ఒప్పంద విధానంలో పనిచేస్తున్న రిసోర్స్ పర్సన్లు/సిబ్బంది కూడా ప్రొపర్ ఛానెల్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు; అయినప్పటికీ, వారు ఆ పని కోసం ఎటువంటి గౌరవ వేతనం పొందేందుకు అర్హులు కాదు. ఇతర నిబంధనలు మరియు షరతులు అలాగే ఉంటాయి.

- **గమనిక :**
  - మారథాన్(దీర్ఘకాల పోటీ) గూగుల్ మీట్ ద్వారా నిర్వహించబడుతుంది కాబట్టి పాల్గొనే వారందరికీ చెల్లుబాటు అయ్యే ఇమెయిల్ ఖాతా (ప్రాధాన్యంగా జిమెయిల్ ఖాతా) ఉండాలి.
  - ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు తెలుగు టైపింగ్‌లో ప్రావీణ్యం తప్పనిసరి.
  - ఎంపికైన అభ్యర్థుల జాబితా 25.08.2023న వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయబడుతుంది.
  - మారథాన్‌లో(దీర్ఘకాల పోటీలో) పాల్గొనే సమయంలో అందరూ సమర్థాధికారి ద్వారా నిర్దేశించిన ప్రవర్తనా నియమావళి/మార్గదర్శకాలకు కట్టుబడి ఉండాలి. భారతీయ భాషా సంస్థ అనేది విద్యా మంత్రిత్వ శాఖ, న్యూఢిల్లీ, భారత ప్రభుత్వం క్రింద పనిచేసే ఒక అధీన కార్యాలయం. పని సమయంలో ఏదైనా ఉల్లంఘన/దుష్ప్రవర్తన జరిగినట్లైతే సంస్థ/భారత ప్రభుత్వం, నిబంధనల ప్రకారం తీవ్రమైన క్రమశిక్షణా చర్యలను తీసుకుంటుంది.
  - ఏ కారణం చెప్పకుండానే ఏదైనా దరఖాస్తును ఆమోదించే లేదా తిరస్కరించే హక్కు సంస్థకు ఉంది.
  - ఎటువంటి కారణాలు లేకుండా ఈ కార్యక్రమాన్ని ముందుగా నిర్వహించడానికి, వాయిదా వేయడానికి లేదా రద్దు చేయడానికి సంస్థకు హక్కు ఉంది.

- **ఎలా దరఖాస్తు చేయాలి**
  - ఆన్‌లైన్ మారథాన్ నందు(దీర్ఘకాల పోటీలో) తెలుగు భాషలో ప్రశ్నాంశ రచన కోసం హాజరయ్యేందుకు సిద్ధంగా ఉన్నవారు దిగువ ఉన్న "ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్" లింక్‌ను క్లిక్ చేయడం ద్వారా ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు. దయచేసి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసేటప్పుడు దశలను జాగ్రత్తగా అనుసరించండి. చివరి దశలో మీ రిజిస్ట్రేషన్ ఫారమ్ యొక్క పిడిఎఫ్ ఫైల్ రూపొందించబడుతుంది మరియు మీ నమోదిత ఇమెయిల్ ఐడికి పంపబడుతుంది. ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ లింక్ https://www.ciil-ntsindia.net/Announcements.aspx అనౌన్స్‌మెంట్స్ నందు తెలుగు మీద క్లిక్ చేయండి.